పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధికారి కె. ఆమ్రపాలి, ఎమ్మెల్యే,కలెక్టర్ కె. వెట్రిసెల్వి





**దెందులూరు, పెన్ పవర్, మే:1:** ప్రభుత్వం అందిస్తు ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. ఆమ్రపాలి పేర్కొన్నారు. గురువారం పెదపాడు మండలం వట్లూరులో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి లతో కలిసి గ్రామంలో పర్యటించి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని లబ్దిదారులకు ప్రత్యేక అధికారి వివరించారు,
జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే మాసపు ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు అందించే క్రమంలో జిల్లాలో ఉన్న 2,59,685 మంది పించను దారులకు ప్రభుత్వం రూ. 112.98 కోట్లు విడుదల చేసిందన్నారు. గురువారం మధ్యాహ్నం నాటికే 2,21,148 మంది పించనుదారులకు రూ. 95.99 కోట్లు(85శాతం) పంపిణీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీకి 5,292 మంది సిబ్బంది ఉదయం 7.00 గంటల నుంచే పింఛన్ల పంపిణీ చేపట్టారన్నారు. మే ఒకటవ వ తేదీన పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే రెండవ తేదీ శుక్రవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్.టి.ఆర్. హయాంలో రూ. 35 తో మొదలైన పింఛన్లు ఈనాడు నాలుగు వేల రూపాయలకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న రూ. నాలుగు వేల పింఛన్ లో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు హాయాంలో రూ. 2,840 కు పెరిగిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన పించన్లు తో సహా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం 26 రోజుల్లో బకాయిలతో సహా పింఛన్ అందించడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతకు ఇది మచ్చుతునక అన్నారు. గ్రామంలో పక్షవాతంతో మంచం పట్టిన వృద్ధుడుని పరామర్శించే సమయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చూచి కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ సందర్భంగా అతనికి ధైర్యానిస్తూ ఇప్పుడే ప్రత్యేక అధికారి ప్రస్తుత పెన్షన్ ను రూ. పదిహేను వేలుకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందన్నారు.
వీరి వెంట డిఆర్డిఏ పిడి. డా. ఆర్. విజయరాజు, ఎఎంసి చైర్మన్ గారపాటి రామసీత, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడివో అమీల్ జమ, స్థానిక నాయకులు కొమ్మన లక్ష్మణమోహన్, తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పై అవగాహన

**పెనుమంట్ర,పెన్ పవర్, మే-01:**మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 4 వ రోజు గురువారం
శాఖా గ్రంథాలయంలో మానవత పెనుమంట్ర మండలం అధ్యక్షులు కర్రీ కృష్ణా రెడ్డి పిల్లలకు జనరల్ నాలెడ్జ్ మీద అవగాహన కార్యక్రమం, పి. సువర్ణ గౌరి పిల్లలకు ఇంగ్లీష్ సంబంధించిన కథలు మరీయు తెలుగు నీతి కథలు చెప్పడం జరిగిందని గ్రంథ పాలకుడు పి టి ఎస్ కుమార్ గురువారం తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో పి ఝాన్సీ, కే తరుణ్, యు రేష్మ, కే సాహితి, ఎం లోకేష్, జి సాయి సాకేత్ రెడ్డి, కార్తీక రెడ్డి, ఎం ఎం ప్రదీప్ రెడ్డి, సహస్ర,.జశ్వంత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత



మరియు గ్రంథాలయ సిబ్బంది కలిసి నిర్వహించడం జరిగిందని కుమార్ తెలిపారు.

# శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలి

కలెక్టర్ షణ్మోహన్




**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.
గురువారం కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ తదితరులతో హాజరై, వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు వేసవి శిక్షణ శిబిరం దోహదపడతుందని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో ఈ వేసవి శిక్షణ శిబిరాల ద్వారా 22 అంశాలలో నిష్ణాతులైన కోచుల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెలరోజులు పాటు వివిధ క్రీడాల్లో నిర్వహించే ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని తమ క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.
ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయన్నారు. ఇప్పటివరకు విద్యార్థులు చదువులు, పరీక్షల్లో నిమగ్నం అయిపోయారని, విద్యార్థులందరికీ వేసవి సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం తరపునుంచి ఇటువంటి శిక్షణ శిబిరాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.
పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వేసవి సెలవులను సద్విని చేసుకుంటూ తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో శిక్షణ పొంది చక్కని పునాది వేసుకోవాలన్నారు. తాను విద్యార్థి దశలో వివిధ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నానని ఆయన తన విద్యార్థి దశ రోజులను గుర్తుచేసుకున్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.
అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో వివిధ క్రీడా అంశాల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చే క్రీడా శిక్షకులకు జిల్లా కలెక్టర్.. ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, క్రీడా శిక్షకులు రవిరాజు, లంక జార్జ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన గణనలో కులగణన చేర్చడం హర్షణీయం



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-01:**
కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేర్చడం హర్షణీయం అని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గున్నేపల్లి పుల్లాజీ అన్నారు. గురువారం పెనుమంట్రలో ఆయన మాట్లాడుతూ జనగణనలో కులగణన చేర్చడంపై ప్రధాని నరేంద్రమోడీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జాతీయ జనగననలో కుల గణన చేరుస్తూ కాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం పారదర్శక మైనదని, చారిత్రాత్మకమైనదని, దేశ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ నిర్ణయం కోసం యువత, బిసి సమాజం ఓబీసీ సమాజం, అన్ని వర్గాలు, బడుగు బలహీన వర్గాలు, వివిధ కులాలు ఈ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాయన్నారు.
దేశం అన్ని వర్గాలు కు అభివృద్ధి ఫలాలు అభవృద్ధి తో పాటు సంక్షేమన్ని అందించే అవకాశం దక్కుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ల్యాబ్ టెక్నీషియన్ మృతి





**గంగవరం, పెన్ పవర్ ,మే 1:** గంగవరం సమీపాన బుధవారం రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం.. రంపచోడవరం మండలంలోని వాడపల్లి పీహెచ్సీలో ల్యాబ్ టెక్నీషియన్గా పనిచే స్తున్న మిరియాల బాపన్న దొర (40) విధులు ముగించుకుని గంగవరం వస్తున్నారు. గ్రామ సమీపంలోకి వచ్చే సరికి ఇతని బైక్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ వెంకటేశ్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అడ్డతీగల సిహెచ్సీకి తరలిం చారు. బాపన్నదొరకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాపన్న దొర మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 1:**ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు మండల నాయకుడు పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో స్థానిక లారీ యూనియన్ ఆఫీసు వద్ద నుండి వై ఆర్ సి వరకు ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మేడే జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. బాలాజీ చౌక్ సెంటర్లో కార్మికులను ఉద్దేశించి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకుంటున్నారని ఇది చరిత్ర చెప్తున్న సత్యమన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద విశ్రాంతి ఉద్యోగి అంజిబాబు మే డే అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడి యూనియన్ సభ్యులు కే సునీత, ఎన్ అమరావతి,పి నూకరత్నం, జె రాణి, పి దుర్గా సూర్య కుమారి, ఆశ వర్కర్ యూనియన్ కే గంగాభవాని, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, రౌతు సత్యనారాయణ, మాసా రామారావు, పెద్దబాటి గురయ్యమ్మ ,గండి వెంకటరావు , కార్మికులు పాల్గొన్నారు.

# విజయ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను అందుకోవాలి

కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయ స్ఫూర్తిని కొనసాగించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సేట్, మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీవిద్యార్థులను అభినందించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షలలో 600 మార్కుల సాధించి స్టేట్ టాపర్ గా నిలిచిన భాష్యం హైస్కూల్ విద్యార్థిని యాళ్ల నేహాంజలి, మండల టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగా హాజరై తమ ప్రతిభ, పట్టుదలలతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాలువాలు కప్పి అభినందించి, 10 వేల రూపాయల నగదు, ప్రేరణాత్మక పుస్తకాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలలో పదవ తరగతి పరీక్ష ముఖ్యమైన తొలి అంకమని, పదవ తరగతిలో ఉత్తమ మార్కులతో సాధించిన విజయం జీవితంలో సమున్నత లక్ష్యాలను ఆత్మవిశ్వాసంతో అందుకోవడానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. చిన్నపుడు టెన్త్ పరీక్షలో తాను జిల్లా టాపర్ గా నిలిచిన సందర్భాన్ని అయన గుర్తు చేసుకున్నారు. అలాగే టాపర్లు , వారి తల్లిదండ్రులు అందరితో ఆయన ఆత్మీయంగా మాట్లాడుతూ టాపర్లు అందరూ ఇదే స్ఫూర్తితో తాము ఎంచుకున్న కోర్సులలో రాణించి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తాము చదువుకోలేక పోయినా, పేదరికంలో ఉన్నా తమ పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. తల్లిదండ్రులు ఇరువురిని కోల్పోయినా నిబ్బరంతో చదివి టాపర్ గా నిలిచిన విద్యార్థినికి అండగా నిలుస్తామని ధైర్యంగా ఉన్నత చదువులు కొనసాగించాలని భరోసా నింపారు. ముఖాముఖిలో ఒక విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించి ప్రైవేట్ స్కూల్ లో చదివించిన తమ కుమారుడి కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివించిన తమ కూతురు మంచి ర్యాంకు వచ్చిందని తెలియజేయగా, ప్రభుత్వ స్కూళ్లు పట్ల అపనమ్మకాన్ని తల్లిదండ్రులు వీడాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన 9,108 మంది విద్యార్థులు ఫస్ట్ డివిజన్ లో పాస్ అవడం ముదావహమని, ఇది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ భోధనా ప్రమాణాలకు దర్పణం పడుతోందన్నారు. 600 లకు 600 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్ గా నిలిచిన యాళ్ల నేహాంజలిని, ఆమె తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉన్నత విద్యలో మరింత రాణించాలని కోరారు. అనంతరం టెన్త్ తరువాత తమ ఆశక్తి కనగుణంమైన కెరీర్ ఎంపిక గురించి, ట్రిబుల్ ఐటి, ఎంపిసి, బైపిసి తదితర కోర్సులు గురించి విద్యాశాఖ అధికారులు టాపర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ జె.



మనీషా,జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్, కాకినాడ, పెద్దాపురం , డిప్యూటీ డిఈఓలు ఎన్.వెంకటేశ్వరరావు, ఐ.ప్రభాకరశర్మ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రాజశేఖర్, డిసిఈబి సెక్రటరీ యం.వెంకటేశ్వరరావు, యంఈఓలు, హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అడ్డతీగల లో ఘనంగా మేడే కార్యక్రమం...





**అడ్డతీగల, పెన్ పవర్, మే01:** మండల కేంద్రమైన అడ్డతీగల లో వినాయక తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, మిడ్ డే మీలవర్కర్స్వర్కర్లు ,ఎలక్ట్రికల్ వర్కర్స్, హాల్ టెక్ వర్కర్స్, పెయింటింగ్ వర్కర్స్, కార్పెంటర్స్, సెంట్రింగ్ వర్కర్స్, అన్ని రంగాల నుండి కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కోలాటం డప్పు మేళాలతో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పులిహోర, మజ్జిగ పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంపచోడవరం డివిజననిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చీకట్ల.శామ్యూల్, సిఐటియు మండల అధ్యక్షుడు సురేష్, సిఐటియు డివిజన్ నాయకురాలు బి.నిర్మల ,చాగంటి. ఆదినారాయణ ,నక్క.పెంటా రావు, నెంబర్ అప్పారావు, లింగం.పెద్ద కాపు, చింతాజీ.అబ్బులు, శ్రీను,మొదలకు వారు పాల్గొన్నారు. అలాగే అడ్డతీగల జిసిసి గోడౌన్ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏ ఐ టి యు సి నాయకులు ఏ.రాజబాబు జెండా ఎగరవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం 1939 సంవత్సరముల క్రితం మన పూర్వీకులు 8 గంటల పని దినాలు కావాలని పోరాటాలు జరిపిన రోజు మేడే గా గుర్తించారని అలాగే కార్మికులకు ఉన్న హక్కులను పోరాడి సాధించుకున్నారు తప్ప ఎవరి దయాదాక్షిణ్యాల మీద వచ్చినవి కాదని ఆయన గుర్తు చేశారు. జిసిసి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అనే సంవత్సరాలనుండి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా ఈ అంశంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి హమాలీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మేడే నిర్వహణ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,మే 1:** కష్టపడే ప్రతి శ్రామికుడు గొప్పవాడేనని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లిలో జెండా ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి వారి హక్కులను సంరక్షించుకోవాలని సూచించారు. కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు .మెడ బలిమి రామకృష్ణ కార్మికుడు మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో జిలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జనసేన నాయకులు చిరి శ్రీను ,కోలా మధు, సిరి రాంపండు, కూటమి నాయకులు, ఆటో యూనియన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ ఉద్యమ పోరాటస్ఫూర్తిని విద్యార్థులు అవగాహన చేసుకోవాలి



**ఏలూరు ఎన్ పవర్ మే 1**జాతిపిత మహాత్మా గాంధీ ఉద్యమ పోరాటస్ఫూర్తిని విద్యార్థులు అవగాహన చేసుకోవాలని రిసోర్స్ పర్సన్ బెహర శివపార్వతి అన్నారు. పెదపాడు శాఖా గ్రంథాలయం నందు వేసవి సెలవులలో భాగంగా ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో నాలుగవ రోజు గురువారం విద్యార్థిని విద్యార్థులు శిక్షణా తరగతులకు చాలా ఉత్సాహంగా పాల్గొనినారు రిసోర్స్ పర్సన్ శ్రీమతి బెహర శివపార్వతి "మహాత్మా గాంధీ "(మోహన్ దాస్ కరంచంద్ గాంధీ) జీవిత చరిత్రను విపులంగా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిగా తెలియపరచి బాల బాలికలను కొన్ని ప్రశ్నలు అడుగుట జరిగినది. అనంతరం పరమానందయ్య శిష్యుల కథలోని"కాలువ దాటుట" అనే కథను బాలికలచే చదివించుట జరిగినది. తరువాత నృత్య శిక్షణలో భాగంగా బాలికల చేత డ్యాన్స్ చేయించుట జరిగినది. ఈ కార్యక్రమములో 28 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించుట జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగింది.

# ఏడిద లో ఉచిత వైద్య శిబిరం.



**మండపేట. పెన్ పవర్.మే 1:**మండపేట మండలం ఏడిద గ్రామంలో పి.వి.ఆర్ నారాయణరెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం లో రోగులకు రక్తపోటు, మధుమేహం గుండె పరీక్షలు,ఇకో టెస్ట్ లు ఉచితంగా నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి, జనరల్ సర్జన్లు డాక్టర్ నిఖిల్, దీపిక ఫార్మడి, పి.ఆర్.ఒ పి.చిట్టిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు






**కాజులూరు, పెన్ పవర్,మే1:** ప్రజా సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తామని ఎన్నికల వేళ హామిఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నా యంటూ ఏపీ కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు దుయ్యబట్టారు.గురువారం మండలం లోని పలు గ్రామాలలో 140వ కార్మిక దినోత్సవ కార్యక్రమాలను శ్రామిక,కర్షక కార్మిక సోదరులు ఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా కాజులూరులో సీఐటియూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజబాబు మేడే జెండాను ఆవిష్కరించి ,గౌరవ వందనం సమర్పించారు.అనంతరం కార్మికసోదర, సోదరీమణులు గ్రామ వీధులలో ఎర్రజెండాలతో ర్యాలీలు నిర్వహించారు. అదేవిదంగా గొల్లపాలెంలో వీర వెంకటేశ్వర లేబర్కాంట్రాక్ట్ సొసైటిలో సంఘ కార్యదర్శి పెంకే సత్యనారాయణ ఆధ్వర్యంలో, కాజులూరు భవన నిర్మాణ కార్మికసంఘం నాయకుడు యాళ్ళ సత్తిబాబు ఆధ్వర్యంలోనూ కార్మిక సోదరులు మేడే జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మే డే దినోత్సవం విశిష్టతను పలువురుకి వివరించారు.కార్యక్రమంలో సీఐటియూ నాయకులు సత్యదుర్గా,సత్యవేణి, సుమలత, లావణ్య.అంగన్వాడి సెక్టారు లీడరు టి వరలక్ష్మి, నేకూరి అరుణ, మంగాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, కౌలు రైతుసంఘం నాయకులు తదితర్లు పాల్గోన్నారు.

# మే డే కార్మికులు చైతన్యం.ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. మే 1:**తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతీ కష్టజీవికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మేడే శు భాకాంక్షలు తెలిపారు. మండపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఈరోజు అని అన్నారు. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదన్నారు. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, గడి రాంబాబు, గుండు తాతరాజు, రామచంద్రపురం డివిజన్ తెలుగునాడు అధ్యక్షులు ఎ.భాస్కరరావు, సెక్రటరీ కె.నరసింహరాజు, నేరుడుమిల్లి మురళీ, కురసాల సత్యనారాయన, బొచ్చా నరసింహమూర్తి, నెల్లిపూడి సత్యనారాయణ, మచ్చా నాగు, ఆకుల సత్తిబాబు, శిరంగి ఈశ్వరరావు, ఈలి తాతాజి, బత్తుల గణపతి, సాధనాల చక్రపాణి, వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు, తదితర్లు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానంబి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు



**రాజవొమ్మంగి, పెన్ పవర్ మే 01:** రాజవొమ్మంగి బాలికలగురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి మే నెల 18 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఎంపీసీ, బైపిసి, హెచ్ ఈ సి గ్రూపులకు దరఖాస్తు చేసుకోవాలని ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని ప్రతి గ్రూపు నుండి గిరిజన విద్యార్థులకు 36 సీట్లు ఇతరులకు 4 సీట్లు చొప్పున రిజర్వేషన్ కల్పించగా మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు

# పందిరిమామిడి,సిరిగిందలపాడు గ్రామాల్లో ఉచిత బట్టలు పంపిణీ



**ఏలూరు పెన్ పవర్ మే1 :** రంపచోడవరం పరిసర గ్రామాలైన పందిరిమామిడి,సిరిగిందలపాడు గ్రామాల్లో వాల్ ఆఫ్ కైండ్ నెస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏలూరు వారిచే ఉచిత బట్టలు పంపిణీ కార్యక్రమం గత నెల 27 నిర్వహించినట్లు ఆ సంస్థ ఆర్గనైజర్ పొనుగుపాటి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 2వేల మందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేసామన్నారు.కొండపల్లి నుండి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జోనీ కుమారి లయన్స్ క్లబ్ రాజమండ్రి ప్రెసిడెంట్ అల్లాడి కవిత కలసి ట్విన్నింగ్ ప్రోగ్రాం చేయటం జరిగింది వారితో పాటు పేస్ బుక్ లొ గుడ్ ఫ్రెండ్స్ చారిటీ గ్రూప్ సహాయ సహకారాలు అందించారు.

# మే డే రోజున రెండు కుటుంబాలకు ఉపాధి కల్పించిన కార్మిక శాఖ మంత్రి సుభాష్.

## రెండు బడ్డీ షాపులు తయారు చేయించి అందజేత.

**కె గంగవరం పెన్ పవర్ మే 1:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మే డే పండుగ సందర్భంగా ఇద్దరు నిరుపేద కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకున్నారు.రామచంద్రపురంకు చెందిన ఉపాధి లేని కార్మికుడు మందపల్లి రాముడికి చెప్పులు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఒక బడ్డీ కొట్టు స్వయంగా తయారు చేయించి మే డే సందర్భంగా అందించారు.అలాగే అనసూరి తులసి అనే నిరుపేద మహిళకు కుటుంబ జీవనోపాధి నిమిత్తం పాన్ షాప్( బడ్డీ కొట్టు )ను తయారు చేయించి అందజేశారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం - మే డే ను ముందస్తుగానే ఎంతో వైభవంగా రామచంద్రపురంలో నిర్వహించిన మంత్రి సుభాష్ తన తండ్రి వాసంశెట్టి సత్యం పేరుతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఇరువురి నిరుపేదలకు బడ్డీ కొట్లు అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమాలు నిర్వహించే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కార్మికులకు అతి ప్రాముఖ్యమైన మే డే పండుగ రోజున రెండు కుటుంబాలకు దారి చూపించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కష్టకాలంలో ఉన్న కుటుంబాల పట్ల కనికరం చూపిస్తూ మంత్రి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరుతో ఉన్న ఫౌండేషన్ ద్వారా జరిగే సేవలు నిరూపమానంగా ప్రజలు కీర్తిస్తున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని, తన సొంత నియోజకవర్గ ప్రజల కోసం ఏదైనా చేయడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రకటించారు.



# సిపిఐ ఆద్వర్యంలో.కార్మిక దినోత్సవం.



**మండపేట. పెన్ పవర్.మే 1:**కరాచీ సెంటర్ వద్ద వామ పక్షాల అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ మండపేట పట్టణ కమిటీ అధ్యక్షులు సిర్ర జోజి బాబు మాదిగ అధ్యక్షతన కార్మిక దినోత్సవం నిర్వహించారు.139 వ మేడే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు జిల్లెల దాసు లు హాజరయ్యారు. సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కార్మిక సంఘాల నాయకులు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దూలి జయరాజు మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామీకరణ అభివృద్ధి అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి వేరేలా వుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఎందరికో ఉపాధి కల్పించిన చెల్లూరు షుగర్ ఫ్యాక్టరీ, మండపేట సూర్య చంద్ర పేపర్ మిల్లు లు మూతపడ్డాయన్నారు. కార్మికులకి సంబంధించిన వైద్యశాల, వంద పడకల ఆసుపత్రి ఈ నియోజకవర్గంలో నిర్మించడం మంచిదన్నారు. త్వరితగతన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తులు పని వార్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెందుర్తి వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వీరమల్లు సందీప్, మలువలస గణపతి, టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు బొచ్చ నరసింహారావు, రఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు గాలంకి నాగేశ్వరావు, జై భీమ్ రిక్షా కార్మికుల యూనియన్ నాయకులు అయినవిల్లి రమణ, ఏడిద ఏసు, సైకిల్ మెకానిక్, మోటార్ సైకిల్, వడ్రంగి, గోల్డ్స్మిత్, టైలర్స్, బాబు జగ్జీవన్ రావ్ పెయింటర్స్ యూనియన్ లు సభ్యులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి లో ఘనంగా మే డే వేడుకలు

- మేడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం- సిఐటియు జిల్లా అధ్యక్షులు రామరాజు పిలుపు






**రాజవొమ్మంగి: పెన్ పవర్ మే 01**:మే డే ను పరిష్కరించుకొని మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులుమేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజువొమ్మంగి లో తొలుత సిఐటియూ జెండాను సీనియర్ నాయకురాలు ఎన్ మంగ ఎగరవేశారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లూరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం గాఏర్పడికార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినాదించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు యుటిఎఫ్ గిరిజన సంఘం ఇతర ప్రజా సంఘాల నాయకులు పి రామరాజు,డి పైడిమల్లు, ఎస్ ఆచ్చారావు,కె వెంకటలక్ష్మి,కొండ్ల సూరిబాబు,టి.శ్రీనులు మాట్లాడుతూ. ప్రపంచంలోని అనేక పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షోభం మరింత తీవ్రమవుతోందని.ఆ సంక్షోభ భారాలను శ్రామికులపై వేయడం, వాటికి వ్యతిరేకంగా పెరుగుతున్న కార్మికవర్గ పోరాటాలు,ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి మూలంగా అమెరికాతో సహా అనేక దేశాల్లో అధికార పార్టీలు ఎన్నికలలో ఓటమి చెందాయన్నారు. అంతేకాకుండా,భారత దేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,తీవ్రమవుతున్నా శ్రామికవర్గ పోరాటాల నేపథ్యంలో శ్రామికవర్గం మేడే జరుపుకుంటోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోట్లు చేసిందని ఇది చాలా దుర్మార్గం అన్నారు.కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, స్కీం వర్కర్లు అంగన్వాడి,ఆశ, మిడ్డే మీల్స్ వర్కర్లకు పనికి తగిన వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఉద్యోగ,ఉపాధ్యాయులు, కార్మికులు సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లు చిన్నారులు ప్రదర్శించిన కోలాటం,దింసా,కార్మిక సంఘాల గీతాలకు లయబద్ధంగా చేసిన నృత్యాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ తాపీ మేస్త్రీ ఎలక్ట్రికల్ హమాలి గిరిజన సంఘం డివైఎఫ్ఐ,యూటీఎఫ్ సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు.సిహెచ్ కుమారి,ఎస్ వీరబాబు, ఎన్ అచ్చారావ్,కె జగన్నాధం,ఎం రమేష్, సిహెచ్ రాంబాబు,కె రాంబాబు,ఎ యోహాన్, బద్రి,ఎన్ రామకృష్ణ,ఎస్ నాగు,సత్యవతి, అమ్మిరాజు,రత్నం, మోహన్, బి వి ఎస్ ఎన్ గుప్తా,పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## మేణ్ణి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 1**:అన్నదేవరపేట గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు మేణ్ణి సురేష్ నానమ్మ మేణ్ణి బంగారమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. మేణ్ణి కుటుంబ సభ్యులను వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పరామర్శించి, బంగారమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాస్, నాయకులు చల్లా వెంకట రాజారావు, శివ గంగారావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలి- సామాజిక కార్యకర్త పాండురంగ



**టీ నర్సాపురం, పెన్ పవర్, మే 1:** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని సామాజిక కార్యకర్త గుండె పాండురంగ డిమాండ్ చేశారు.బొర్రంపాలెం గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగి దాదాపుగా 8 నెలలు కావస్తుందని పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఏప్రిల్ నెలలో, మే నెలలో ఉపాధి కూలీలకు ముమ్మరంగా పనులు చేస్తూ ఉంటారని కానీ అటువంటి పరిస్థితులు కానరావడం లేదని ఉపాధి కూలీలు వాపోతున్నారని అన్నారు.ఇప్పటికైనా ఏ పీ ఓ చొరవ చూపి బొర్రంపాలెం గ్రామంలో ఉపాధి కూలీలకు తక్షణమే ఉపాధిని చూపించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు ఉపాధి చూపించని యెడల తక్షణమే ఉపాధి కూలీలతో మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేయవలసిన వస్తుందని అన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత.





వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్,మే1:** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి గ్రామంలో పురాతన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములో స్వామివారికి గురువారం అష్టోత్తర శత(108) కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనం శ్రీధర్ ఆచార్యులు, ఆలయ ట్రస్టీ వెంకటరాజా గోపాల రామకృష్ణ ప్రసాద్ బహుదూర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. వేణుగోపాల స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గిరిబాబు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గిరిబాబును వేద పండితులు ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. ప్రధాన అర్చకులు గోవర్ధనం శ్రీధర్ మాట్లాడుతూ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం ప్రతిష్ట మహోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామివారికి అష్టోత్తర శతకంభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని గ్రామ శ్రేయస్సు లోక కళ్యాణార్థం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం




**చింతలపూడి, పెన్ పవర్,మే:1:**మేడే దినోత్సవం సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు తెలిపారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని ప్రవేటీకరణ విధానాలను విడనాడాలని లేనిపక్షంలో కార్మిక వర్గం మొత్తం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను మండల కార్యదర్శి తొర్లపాటి బాబు ఆవిష్కరించారు పాత బస్టాండ్ మున్సిపల్ వర్కర్స్ స్తూపం వద్ద ఏఐటియుసి జండాను జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ స్థూపం వద్ద జెండాను ఆ సంఘం అధ్యక్షులు మొగలి శ్రీనివాసరావు , ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎంప్లాయిస్ యూనియన్ స్థూపం వద్ద జెండాను ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ నారాయణరావు ఫైర్ స్టేషన్ సెంటర్ మండల ముఠావర్కర్ సీనియర్ స్థూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు కే అప్పారావు సిపిఐ ఆఫీసు భవనంపై సిపిఐ జెండాను సిపిఐ మండల సహాయ కార్యదర్శి దంతా కృష్ణ లు ఆవిష్కరించారు అనంతరం కంచర్ల గురవయ్య అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో ఎస్కే కాలేషా గంధం అంజమ్మ ఆర్ మరియమ్మ వెలగాడి అనురాధ ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు ప్రజానాట్యమండలి కళాకారులు ఎం అలెగ్జాండర్ విప్లవ గేయాలు ఆలపించారు, కొవ్వూరు కృష్ణ గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. చింతలపూడి మండలంలో రేచర్లలో కంచర్ల గురవయ్య దంతా కృష్ణ, ఎండపల్లి లో ఎస్కే లాల్ బి గనిజర్లలో బోయ రాఘవ పాత చింతలపూడిలో ముల్ల గిరి లాజరు ముల్ల గిరి అలెగ్జాండర్ ఎర్రగుంటపల్లి లో పుల్లూరి శ్రీరామా చారి మద్దిమద్దిన గూడెంలో రాజు బోయిన శ్రీను కంద్రిగూడెంలో పెనుమత్స రామరాజు, గనిజర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం స్థూపం వద్ద చేపల్లి శ్రీనివాసరావు, వన సంరక్షణ సమితి స్థూపం వద్ద ఆ సంఘం అధ్యక్షులు డోలా రాజేష్ పట్టణంలో కోర్టు ముందు ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం స్తూపం వద్ద జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు జెండాలు ఆవిష్కరించారు. గనిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసమే జరిగిన పోరాటంలో చికాగో నగరంలో కార్మికులు సాధించుకున్న విజయమే మేడే అని ఆనాటి నుంచి ఈనాటి వరకు కార్మికులు సాధించుకున్న అనేక హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికులకు పని దినాలు కల్పించాలని, వన సంరక్షణ సమితిలో పనిచేస్తున్న వన సంరక్షణ సమితి సభ్యులకు రెండు ఎకరాల భూమిని వారికి వ్యక్తిగతంగా కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు అందచేత



**లింగపాలెం, పెన్ పవర్, మే:1:** ప్రధాన సెంటర్లో నియోజకవర్గ శాసనసభ సభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీడీవో సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు, మాజీ ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, తాతిన రాధాకృష్ణ, చెన్ను శ్రీనివాస్ యాదవ్, పంతం ప్రసాద్, అసిలేటి అజయ్, మేడూరి జయరాజు, నాయుడు మహేష్,గంట శ్రీనివాస్,పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురంలో ఘనంగా మే డే వేడుకలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 1:**గురువారం మే డే సందర్భంగా వేగేశ్వరపురంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట సిఐటియు జెండాను లక్ష్మీ గణపతి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రెసిడెంట్ వల్లేపల్లి నరసింహమూర్తి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేశారు. అనంతరం కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి అంటూ కార్మికులు తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వల్లేపల్లి నరసింహమూర్తి మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జన్నేపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు దేవన సత్యనారాయణ, జంగా లక్ష్మీపతి, బల్లె శ్రీను, ఆకుల కృష్ణ, దూసనపూడి వెంకటేష్, ఉరకొండి శ్రీనివాస్, కర్రి నాగరాజు, తైలం రామకృష్ణ, దేవన వెంకటేష్, గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు వద్దు.

### హెూటల్ నిర్వాహకులతో కమిషనర్ సమావేశం.



**మండపేట. పెన్ పవర్. మే 1:**హెూటల్స్ లో టి, కాఫీ లు పార్శిల్ కు కవర్లు వాడొద్దని
కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. హెూటల్స్, రెస్టారెంట్స్, టీషాప్స్ బార్ వైన్ షాప్స్ యజమానులతో గురువారం ఆయన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.నాణ్యత ప్రమాణాలపై ఈ సమావేశం జరిగింది. పార్సిల్ ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో టిఫిన్స్ పార్సిల్స్ చెయ్యవద్దని పేర్కొన్నారు. వాటికి బదులుగా అరటి ఆకులు విస్తరాకులతో మాత్రమే టిఫిన్స్, భోజనాలు పార్సిల్స్ చేయాలన్నారు. స్వచ్ఛ మండపేటగా తీర్చిదిద్దే భాగంగా టీ పార్సిల్స్ ప్లాస్టిక్ కవర్లలో వేసి పార్సిల్స్ చెయ్యవద్దని పేర్కొన్నారు. పేపర్ గ్లాసు ఉపయోగించకూడని పేర్కొన్నారు.దాని ద్వారా ప్రజలకు అనారోగ్యం కలుగుతుందన్నారు. దానికి బదులుగా గాజు గ్లాసులు, పింగాణీ కప్పులు, స్టీల్ గ్లాసులు వినియోగించాలని కోరారు.భోజనం హెూటల్స్, రెస్టారెంట్స్ లో నిల్వ వుంచిన ఆహార పదార్థాలను అమ్మరాదని హెచ్చరించారు. ఆహార పదార్ధాలు తయారీ లో ఫుడ్ కలర్స్ ను వినియోగించరాదని ఆదేశించారు. హెూటల్స్ యాజమానులు తప్పకుండా పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. హెూటల్స్ లో పనిచేసే సిబ్బంది కి ఖచ్చితంగా మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికేట్ ఉండాలన్నారు. బార్ వైన్ షాపుల నిర్వాహకులు ప్లాస్టిక్ గ్లాసులను వాడరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజువార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీతారాముల వారి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం





**పెదపాడు, పెన్ పవర్, మే:1:**సకలకొత్తపల్లి లో అత్యంత ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల వారి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు,అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆలయంలోని శ్రీ సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ జడ్పిటిసి గారపాటి రామ సీత, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్ సహా పలువురు కూటమి నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు

**కాకినాడలో ఘనంగా మే డే వేడుకలు**

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**రాష్ట్ర అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మేడే పతాక ఆవిష్కరణ చేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. హెచ్ఎంఎస్ యూనియన్, మినీ వ్యాన్స్ అసోసియేషన్, గూడ్స్ వ్యాన్స్ అసోసియేషన్, మోటార్ లారీ వర్కర్స్ యూనియన్, వినాయక డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్,లక్ష్మీ డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్, స్టిచ్చింగ్ వర్కర్స్ యూనియన్, స్టీవ్ డోర్స్ అసోసియేషన్, ఎక్స్పోర్ట్ అని ఇంపోర్ట్ ఫోన్ లేబర్ యూనియన్, స్కూటర్ మెకానిక్స్ అసోసియేషన్, సూపర్ బజార్ వర్కర్స్ యూనియన్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మెడికల్ షాప్ వర్కర్స్ యూనియన్ కార్యాలయముందు నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక దినోత్సవ మే డే పతాకావిష్కరణ చేసి కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేశారు.
ఆలు పెరగకుండా
శ్రమిస్తున్న కార్మికులందరికీ
'మే డే' సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని,
దేశాభివృద్ధికి పారిశ్రామిక అభివృద్ధికి కార్మికులు మూల స్తంభాలు అని, కార్మికుల శ్రేయస్సు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమ వల్లే సమస్త సంపదలు సమకూరుతాయని వారికి శుభం చేకూరాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు కొండబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపోతు రాము,పినపోతు జీవరత్నం, చొక్కా నానాజీ, రాముడు,ఏలిపే శ్రీనివాస్, మట్టా చిన్ని,ఓలేటి పాండురంగడు, పితాని నూకరాజు,పలివెల వీరబాబు,సత్యనారాయణ,కోలా ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## 8మందికి కారుణ్య నియమకాలు,ముగ్గురికి పదోన్నతులు

- నియామక పత్రాలు అందజేసిన జడ్పీ చైర్మన్



**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము,కాకినాడ నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు చేతులు మీదుగా జిల్లా పరిషత్ యాజమాన్య పరిధి లో పని చేయుచూ ఆకస్మికముగా చనిపోయిన ఉపాధ్యాయులు,ఉద్యోగులు వారసులైన వారికి కారుణ్య నియామకము పై అర్హత అనుగుణముగా అందుబాటులో గల ఖాళీ పోస్టుల యందు ఏడుగురికి జూనియర్ అసిస్టెంట్ గా, ఒకరికి ఆఫీసు సబార్డినేట్ గా, చాలా కాలముగా రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఇద్దరికి, ఒక డ్రైవర్ కి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నత కల్పిస్తూ ఉతర్వులను జారీచేసారు.ఈ సందర్భంగా చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ కార్మిక దినోత్సవము(మే డే) సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేసారు.మే డే రోజున ఎక్కువ మందికి నియామకాలు పదోన్నతలు కల్పించిచున్నందుకు చాలా సంతోషదాయకముగా ఉన్నదని, ప్రతి ఒక్కరు వారికి కలిగిన ఈ అవకాశముతో ఉద్యోగిగా బాధ్యతతో ప్రజా సేవ చేయాలని సమర్ధవంతముగా తమ యొక్క విధులను నిర్వహించి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి వి వి ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ 2020-21 వ సంవత్సరము నుండి గత నాలుగు సంవత్సరములుగా కారుణ్య నియామకము కొరకు మరణించిన ఉద్యోగుల వారసులు నియామకము కొరకు వేచియున్నారని, పదోన్నతులు/రిటైర్మెంట్ వలన కలుగు ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామ ని, ప్రస్తుతము ఎనిమిది మందికి కారుణ్య నియామకములు, ముగ్గురికి పదోన్నతులు కల్పించినట్లుగా తెలియజేసియున్నారు.ఇంకా చాల కారుణ్య నియామక దరఖాస్తులు పెండింగ్ ఉండుట చేత వారికి త్వరితగతిన కారుణ్య నియామకము ద్వారా ఉద్యోగము ఇచ్చుటకై కలెక్టర్ కి విశదికరించగా వారి కామన్ పూల్ నందు ఉద్యోగములు ఇచ్చుటకై ప్రభుత్వము వారికి ప్రతిపాదనలు పంపారని ప్రస్తుతము సదరు ప్రతిపాదనలు ప్రభుత్వము వారి పరిశీలనలో ఉంది అని తెలిపారు.నియామక ,పదోన్నతి ఉత్తర్వులు తీసుకున్న వారు వారి యొక్క హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్,ముఖ్య కార్యనిర్వహణా అధికారి వి వి వి ఎస్ లక్ష్మణరావు వారికి కృతజ్ఞతలు తెలియజేసియున్నారు.ఈ కార్యక్రమమునందు ఉపముఖ్యకార్యనిర్వహణాధికారి జి.ఎస్.రాంగోపాల్ గారు, ఏ.పి పంచాయతి రాజ్ మంత్రిత్వ సిబ్బంది సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ వి వి రమేశ్ , డి విభాగము పరిపాలనాధికారి వి.హెచ్.ఎస్ ఆర్ సుబ్రహ్మణ్యం, ఇతర జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి బాలికల భవితకు కిశోరి వికాసం కార్యక్రమం



**పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్**

**12 రోజుల్లో 12 అంశాలపై అవగాహన**

**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**
బాలికల రక్షణ, వారి అభివృద్ధి ముఖ్య లక్ష్యాలుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చాలా ప్రతిస్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే "కిశోరి వికాసం" ప్రోగ్రామ్ అని కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. గురువారం ఆయన కిశోరి వికాసం పై సమ్మర్ క్యాంపైన్ నిర్వహణకు సంభందించి ప్రచురించిన పోస్టర్ని విడుదల చేసారు. కిశోరి వికాసం ద్వారా బాలికలు అందరిలోనూ విద్య, నైపుణ్యం,ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర 12 అంశాలపై బాలికల్లో అవగాహన కల్పించనున్నారని ఆయన తెలియజేశారు.వేసవి సెలవులలో బాలికలు సోషల్ మీడియా కి ప్రభావితులు కాకుండా, వివిధ అంశాలతో కూడినటువంటి అవగాహన కార్యక్రమాలను మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వార్డు, గ్రామ సచివాలయాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 11 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలు లోపు గల బాలికలను,డ్రాపౌట్స్ ను గుర్తించి వారిని గ్రూపులుగా తయారు చేసి వారికి శిక్షణ ఇవ్వనున్నారని తెలియజేయడం అయినది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ బాలిక ఆత్మ స్థైర్యం కలిగినటువంటి ధృడమైన వ్యక్తిగాను,వివిధ చట్టాలపై అవగాహన కలిగి,జీవన నైపుణ్యాలను పెంపొందించు కోవడం లో ఉపయోగ పడుతుంది అని తల్లి దండ్రులు విధిగా ఈ కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని ఆ విధంగా కాకినాడ జిల్లా బాలల స్నేహ పూరిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.
కిశోరి వికాసం వేసవి కాల శిక్షణా కార్యక్రమాలు :
మే 2న బాలికల సమిష్టి పరిచయం, 6న ఋతుక్రమ పరిశుభ్రత, నిర్వహణ, లైంగిక విద్య, 9న బాల్య వివాహం, పునరుత్పత్తి, ఆరోగ్యం, 13న బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, 16న కౌమార దశలో ఐరన్ లోపం, రక్తహీనత, 20న లింగ అసమానత, 23న విద్య, కెరీర్, మార్గదర్శకత్వం, నైపుణ్యాల ప్రాముఖ్యం, 27న సైబర్ మోసాలు, ఆన్లైన్ భద్రత, సమస్యలు, 30న ఆర్ధిక నిర్వహణ, జూన్ 3న కౌమార బాలికల నాయకత్వం, సాధికారిత, 6న శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు ప్రాముఖ్యం, 10న బాల్య వివాహంతో కలిగే అనర్ధాలపై అవగాహన.
క్షేత్రస్థాయి సిబ్బందే కీలకం : కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయడం అయినది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి భాద్యతలు అప్పగించారు, వీరిలో మహిళా పోలీస్ కన్వీనర్ గా, అంగన్వాడీ టీచర్, ఏ ఎన్ ఎం, విలేజ్ ఆర్గనైజర్ లు సభ్యులు గా ఉంటారు, గ్రామ, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శి, వి.ఆర్వో,డి.ఆర్.డి.ఏ,మెప్మా, విధ్యా, పోలీస్, ఇంటర్ బోర్డ్, ఎస్.ఎస్.ఏ స్కిల్ డెవలోప్మెంట్, శాఖలకు సంభంధించిన సిబ్బంది అందరు పాల్గొనాలని, ఇది ఒక స్ఫూర్తి దాయకంగా అందరు సమన్వయంతో వారి పరధిలో ఉన్నటువంటి ప్రతీ బాలిక కిశోరి వికాసం ద్వారా గ్రూప్ ల్లో చేర్పించి వారిని చైతన్య వాంతులు గా చేయవలసిన భాద్యత అందరిపై ఉన్నదని తెలియపర్చడం అయినది. ఆ దిశగా జిల్లా స్థాయి ఆఫీసర్లు, మండల స్థాయి వారికి, మండల స్థాయి అధికారులు గ్రామ మరియు వార్డు అధికారులకు మార్గదరసుకత్వం వహిస్తూ కిశోరి వికాసం ప్రోగ్రామ్ విజయవంతం గా నిర్వహించేలా చూడాలి అని పిడి మెప్మా,డియం.హెచ్.ఓ,పిడి ఐసిడిఎస్,వారికి సూచించడం అయినది. దీనిపై ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పెట్టి ఈ కార్యక్రమం అమలు అయ్యే విధానాన్ని పర్యవేక్షించ వలసినదిగా ప్రాజెక్టు డైరెక్టర్, మహిళా అభివృద్ది మరియు శిశు సంక్షేమ శాఖ, కాకినాడ జిల్లా వారిని ఆదేశించడం అయినది.

## జిల్లా టీడీపీ కార్యాలయములో మేడే ఉత్సవాలు

**కాకినాడ,పెన్ పవర్ మే 1:**ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరయ్యారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కొండబాబు , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్మికుల జెండాను ఆవిష్కరించారు. కార్మికులతో కలిసి మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులకు స్వీట్లు పంచారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వృత్తుల్లో భవన నిర్మాణ వృత్తి అత్యంత విలువైనదని, ఎంత ధనికుడైన నివసించాలంటే ఇంటిని కార్మికుడే కట్టివ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కార్మికులందరూ గ్రూపుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదాల సమయంలో ఆ ఇన్సూరెన్స్ కుటుంబానికి అండగా నిలుస్తుందని వివరించారు."నేను కూడా ఒక కార్మికుడినే. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన నేను ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను. కాబట్టి కార్మికుల కష్టం నాకు తెలుసు," అని కొండబాబు భావోద్వేగంగా చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. కాకినాడ నగరంలో కార్మికులకు అన్ని విధాలుగా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబా, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెపూడి వీరు, తుమ్మల



రమేష్, చింతలపూడి రవి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

**పెద్దాపురం, పెన్ పవర్, మే 1 :** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని నాగంపేటకు చెందిన ఆకాశపు రమ సత్యశ్రీ వెన్ను సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అయ్యే ఖర్చు భరించే శక్తి లేక సత్యశ్రీ కుటుంబ సభ్యులు రాజా సూరిబాబు రాజును సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి స్థానిక ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఒక్కరోజులోనే సత్యశ్రీ చికిత్స కోసం రూ. ఐదు లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా సూరిబాబురాజు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ



నాయకులు రంధి సత్యనారాయణ, యాళ్ళ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి శిక్షణాశిబిరం



**కాకినాడ.పెన్ పవర్ మే 1 :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ,కాకినాడ శాఖ వారిచే రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరగనున్న నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు కు ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి ) వేదిక కానున్నది. ఈ నెల 2 నుండి 5 వ తారీఖు వరకు జరగనున్న ఈ సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు రానున్నారు. సదస్సులో రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు, సూత్రాలను, లక్ష్యాలను తెలియజేస్తారు. ప్రథమ చికిత్స పై అవగాహన, విపత్తుల నిర్వహణ, రోడ్ల భద్రత మాదకద్రవ్యాల వ్యతిరేకత, పర్యావరణ పరిరక్షణ, కెరియర్ డెవలప్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలతో పాటు
వ్యక్తిత్వ వికాసం, రక్తదానం పై అవగాహన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని కార్యక్రమ నిర్వాహకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ వై డి రామారావు తెలియజేశారు. యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాలతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలను కూడా నిర్వహించనున్నట్లు కాకినాడ ఐ ఆర్ సి యస్ వైస్ చైర్మన్ , ఆదిత్య డిగ్రీ ,పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి తెలిపారు.

## అమరావతి పునర్నిర్మాణ సభకు వేలాదిగా తరలిరండి

- పార్టీ శ్రేణులకు డాక్టర్ చప్పిడి పిలుపు
- జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి



**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**అమరావతి పునర్నిర్మాణ సభకు వేలాదిగా తరలి రావాలని మే 2న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిచే సుమారు 46 వేల కోట్ల రూపాయలు పనులు ఇంకా 50 వేల కోట్ల రూపాయల పనులు చేయడానికి ప్రణాళికలు రూపొందించి ప్రారంభమవుతాయని ఈ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేణులు కుటుంబ సాధికార సభ్యులు అందరూ హాజరై ఈ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. మన విజనరీ నాయకుడు ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భారత దేశంలో మన రాజధాని తర్వాత అమరావతి రెండో రాజధాని అన్నంత గొప్పగా అమరావతిని తీర్చిదిద్దే కార్యక్రమంలో ఉన్నారని ప్రజలంతా సహకరించాలని అమరావతి నిర్మాణం పూర్తయితే కొన్ని వేల మందికి ఉద్యోగాలు అలాగే అనేకమందికి ఉపాధి జరుగుతుందని అభివృద్ధిని ఎలా చేయాలో చేసి చూపించే వ్యక్తిగా మన ముఖ్యమంత్రి అలాగే మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు మనమందరం చెప్పవచ్చని తెలిపారు.అలాగే నిన్న అప్పన్న సన్నిధిలో జరిగిన సంఘటన ఏడు మంది భక్తులు మృత్యువాత పడటం చాలా బాధ కలిగించిందని ఐదుగురు మంత్రులు అక్కడే ఉండి వారి యొక్క ఇబ్బందులు అన్నీ కూడా దగ్గరుండి పర్యవేక్షించడానికి చంద్రబాబు అన్ని ఏర్పాట్లు చేశారని అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జగన్ శవ రాజకీయాలు చేయటం అంత మంచిది కాదని తెలియచెప్పారు.

## మేడే సందర్బంగా పారిశుధ్య కార్మికులకు ఘనసన్మానం



**కాకినాడ.పెన్ పవర్ మే 1:** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయం నేడు 10 మంది పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మే డే సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటలో కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందిఅని అన్నారు. అందులో భాగంగా నాలాచట్టం రద్దు, ఉచిత ఇసుక, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో నిర్మాణ రంగంలో లక్షల మంది జీవితాలకు భద్రత కల్పిస్తుంది అని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్ ఎస్ ఎం ఇ పార్కులు నిర్మించడం, ముఖ్యంగా కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అన్ని ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలకు కావలిసిన ఉద్యోగులను తీర్చిదిద్ది ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం' అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తి, వెన్నపు చక్రధర్ రావు,
నులుకుర్తి వెంకటేశ్వర రావు,
బోళ్ల కృష్ణ మోహన్, చీకట్ల వెంకటేష్,డి.ఆర్.యూ.సీ.సీ సభ్యులు ముత్యాల అనిల్,బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బండి నరేంద్ర, లాయర్ దుర్గా ప్రసాద్, బాబ్జి, నరాలశెట్టి సూరిబాబు,యాళ్ల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన పై మోధి కి ధన్యవాదాలు

**కొత్తపేట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ**

**కొత్తపేట పెన్ పవర్ మే 1:**కుల గణనపై మోదీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ కపటత్వాన్ని బహిర్గతం చేసింది.

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నుండి గర్వించదగ్గ నాయకులుగా రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోది నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న మైలురాయి నిర్ణయాన్ని ఓబీసీ మోర్చా హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నది.

ఈ సాహసోపేతమైన పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం, సమాచార విధాన రూపకల్పన, భారతదేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.భారతదేశంలో చివరి సమగ్ర కుల గణనను బ్రిటిష్ ప్రభుత్వం 1931లో నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల డేటా తప్ప, జాతీయ స్థాయిలో అధికారిక కుల గణన జరగలేదు దశాబ్దాలుగా, ఖచ్చితమైన డేటా లేకపోవడం ఇతర వెనుకబడిన తరగతులు ( ఓ బి సి ) ఇతర అణగారిన వర్గాలకు సంక్షేమ విధానాలను రూపొందించడం అమలు చేయడంలో ఆటంకం కలిగించింది. 94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోది ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత నిబద్ధత కు నిదర్శనం,కాంగ్రెస్ ఎన్నో అంశాలు మూలన పెట్టింది కాంగ్రెస్ దశాబ్దాల రాజకీయ అవకాశవాదాన్ని సమాజం బహిర్గత పరచాలి కుల గణన అంశంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసే ప్రయత్నం చేసింది.అధికారంలో వున్నపుడు కుల గణన వైపు చూడకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ పదే పదే కుల గణన డిమాండ్‌ను రాజకీయ నినాదంగా ఉపయోగించుకుంది, దానిని మ్యానిఫెస్టోలు ప్రజా ర్యాలీలలో హామీ ఇచ్చింది, అయితే, అధికారంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరంతరం అమలు చేయడంలో విఫలమయ్యాయి.

2010లో, యూపీఏ హయాంలో, కుల గణనను పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి, పారదర్శక గణన కాకుండా సర్వేను మాత్రమే నిర్వహించాలని ఎంచుకుని సమాజాన్ని మోసం చేసింది సామాజిక ఆర్థిక కుల గణన (ఎస్ ఈ సి సి) నుండి వచ్చిన డేటా ఎప్పుడూ పూర్తిగా విడుదల కాలేదు స్పష్టత పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ఆలోచన దెబ్బతింది.కాంగ్రెస్ దాని కూటమి భాగస్వాములు కుల గణనను కేవలం రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయి. అనే విషయం అందరు గమనించాలి

అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిజమైన ఉద్దేశ్యంతో ఎప్పుడూ కాంగ్రెస్ పని చేయలేదు ఎస్ ఈ సి సి ని ఉపయోగించలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సరిగ్గా ఎత్తి చూపారు.మోడీ ప్రభుత్వం అధికారిక జనాభా గణన కుల గణన తో నిర్మాణాత్మక, పారదర్శక మరియు చట్టబద్ధమైన రీతిలో నిర్వహించబడుతుందని తెలుస్తున్నది.ఐక్యత, సంక్షేమం సామాజిక సామరస్యమే బిజెపి విధానం,సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఖచ్చితమైన డేటా అవసరమని మేము విశ్వసిస్తున్నాము జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చడం ద్వారా విధాన రూపకల్పన అందరి అభివృద్ధి మాటలలో కాకుండా వాస్తవంలోకి వెళ్లనున్నది.ఇది సామాజిక నిర్మాణం కు ఆటంకాలు తొలగిస్తుంది. వనరులను ప్రాతినిధ్యాన్ని నిజంగా అవసరమైన చోట నిర్దేశించడానికి సహాయపడుతుంది.

విచ్ఛిన్నకర ఆలోచనలతో విభజనను నాటిన కాంగ్రెస్ మాదిరిగా కాకుండా, బిజెపి అందరికీ ఐక్యత, పారదర్శకత మరియు అభివృద్ధి కోసం నిలుస్తుంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా, సామాజిక వైరుధ్యాలకు కారణం కాకుండా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ప్రదర్శించింది.

కుల గణన నిర్వహించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక మరియు సాహసోపేతమైన అడుగు, ఇది అణగారిన వర్గాలకు సాధికారత కల్పిస్తుంది, దేశం యొక్క సామాజిక మరియు ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది మరియు కాంగ్రెస్ పార్టీ యొక్క సుదీర్ఘ అవకాశవాదం నిష్క్రియాత్మక చరిత్రను బహిర్గతం చేస్తుంది. సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా పైకి లేచి, దేశ నిర్మాణం యొక్క నిజమైన స్ఫూర్తితో ఈ జాతీయ జన గణన కు



మద్దతు ఇవ్వాలని మేము అన్ని రాజకీయ పార్టీలను మరియు వివిధ వర్గాలను మేధావులను కోరుతు సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ కలిసి, మరింత న్యాయమైన సమగ్ర భారతదేశం వైపు ముందుకు సాగాలి అని ఓబీసీ మోర్చా పిలుపునిచ్చింది.

## ఆర్టీసీ సంస్థ బాగు కోసం విరమణ చేసిన ఉద్యోగుల సలహాలు ఇవ్వాలి.



**ఏలేశ్వరం, పెన్ పవర్,మే1:** ఆర్టీసీ సంస్థ బాగు కోసం పదవి విరమణ ఉద్యోగులు సంస్థకు తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందించాలని ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ అన్నారు.స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన జి.సత్యనారాయణ కు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ తో తమ జీవితం ఆగిపోయింది అనుకోకుండా సంస్థకు సేవలందించాలని కోరారు.ఎం ఆర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యుబిఎం కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ 26 సంవత్సరాలు సర్వీస్ లో ఎటువంటి రిమార్కు లేకుండా క్రమశిక్షణ నిబద్ధతతో తన విధులు నిర్వహించారని కొనసాగారు. ప్రతి ఒక్కరూ సత్యనారాయణ ను ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ఏవి ఎస్ నారాయణ, హెడ్ క్లర్క్ శేఖర్, జివి రామారావు, కే టి మూర్తులు, బి ఎస్ బాబు, ఏపిపిటీబిసి డబ్ల్యూ ఏ,ఏపిపిటిజిఈఏ కోశాధికారి భీమన పాత్ర సూరిబాబు,కే ప్రవీణ్, పి ఎస్ రావు, ఐ శివ, జె శ్రీను,కే బి కే రావు,ఎన్ వి రావు, కే మాణిక్యం, బివివి డి ప్రసాద్, జక్క శ్రీను, వీరవరం శ్రీను, గంగ, ఎల్ ఎన్ రావు,మల్లయ్య, మహిళా కండక్టర్లు విజయ, అమ్ములు,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో ఘనంగా మేడే వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, మే01:**ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆలమూరు మండలంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, ఇతర కార్మిక సంఘాల నాయకులు ఆలమూరు బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ చేశారు. ప్రపంచ కార్మికులారా వర్ధిల్లాలి,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ రెవెన్యూ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి కార్మికుల ఐక్యత చాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాసే విధంగా వ్యవహరిస్తూ పరోక్షంగా ప్రజలపై భారాలు మోపుతూ వ్యవస్థను సంక్షోభంలో నెడుతున్నాయని విమర్శించారు.అలాగే ప్రజా సంక్షేమం కోసం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని ప్రభుత్వాలు నిరంకుశ విధానాలు మానుకోకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. రోజురోజుకు కార్మికులపై పెరుగుతున్న నిర్బంధ విధానాలను వ్యతిరేకించేదుకు సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్,మే1:** సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు పిలుపునిచ్చారు. ప్రతి గురువారం వారపు సంత రోజున ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో వేసవి తాపం నుంచి విముక్తి కల్పించేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఏలేశ్వరం ప్రధాన రహదారి చెంతన ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ విజయబాబు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. విజయబాబు మాట్లాడుతూ వేసవి తాపం పెరుగుతుండడంతో రోడ్డు మీద వెళ్లే బాటసారిలకు మజ్జిగ వితరణ చేసి దాహార్తి తీర్చేందుకు సంఘ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎనిమిదవ వారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వరుపుల చిట్టిబాబు,తాళ్లూరు గొల్లజీరావు, రౌతు సహదేవుడు,గొల్ల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో మజ్జిగ వితరణ చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నాగ శ్రీనివాస్,చక్రధర్ రావు, వాగు రాజేష్,వి సత్యనారాయణ, ముత్యాల గంగరాజు,నర్ల చిదంబరం, గొల్లపల్లి వరప్రసాద్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి



గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, మే1:**వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలను పాటించాలని గంగవరం ఎస్సై వెంకటేష్ సూచించారు. గురువారం స్థానిక వై జంక్షన్లో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు అపరాధ రుసుములను విధించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు





**గంగవరం, పెన్ పవర్ ,మే 1:**ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. సిఐటియు అనుబంధ సంస్థ అయినా ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గంగవరంలో ప్రాజెక్ట్ లీడర్ కేల కే రాణి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మేడే విశిష్టతను వివరించారు. అలాగే లేబర్ కోడ్ సవరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తల అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్లు నాగదేవి, శిరీష, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## కార్మికులకు భద్రత కల్పించే చట్టాలను తయారు చేయాలి.






**-మే డే ఉత్సవాల్లో యుటిఎఫ్ కార్యదర్శి వీరబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, మే 1:** కార్మికులకు ప్రభుత్వాలు భద్రత కల్పించే చట్టాలు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సూరిశెట్టి వీరబాబు అన్నారు.మేడే ఉత్సవాలను పురస్కరించుకుని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు వివిధ శాఖల ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ మేడే కార్మికులకు ఒక పండుగ రోజు అని ఈ పండుగలో అందరూ భాగస్వామ్యం కావడం చాలా సంతోషమని తెలియజేశారు.

ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ కార్మికులకు భద్రత కల్పించే చట్టాలను తయారు చేయాలని,అలాగే అంగన్వాడి ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం జీతాలు పెంచాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా జండా వందనం కార్యక్రమం నిర్వహించి ఏనుగు వీధి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అందరికీ మేడే యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు రత్నం, ఎం శుభరత్నం, పి సావిత్రి,భవన నిర్మాణ కార్మికులు టి.జీవా, డ్వాక్రా యానిమేటర్లు శ్రీదేవి, రాణి, యుటిఎఫ్ నాయకులు ఆర్ శ్రీనివాస్, ఏ వి వి రమణ, అధిక సంఖ్యలో పలు సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## పార్లమెంటు కన్వీనర్ రంబాల ఆధ్వర్యంలో సోము వీర్రాజుకు ఘన స్వాగతం



**కాకినాడ.పెన్ పవర్ మే 1 :**జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు కాకినాడ విచ్చేసిన సందర్భంగా సర్పవరం జంక్షన్ లో బీజేపీ కాకినాడ జిల్లా పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు ,రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా రంభాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సోము వీర్రాజు రెండోసారి ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకుని మొట్టమొదటిసారిగా కాకినాడ రావడం హర్షనీయం అన్నారు. ఒక సామాన్య కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదుగుతూ పార్టీకి ఎనలేని సేవలు చేసిన ఆయనకు ఎమ్మెల్సీ రావడం పట్ల ఉభయ గోదావరి జిల్లాలే కాకుండా ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలను గుర్తించే వ్యక్తిగా బిజెపి శ్రేణుల అభిమానం చూరగన్న వ్యక్తిగా పార్టీ గుర్తించింది కనుకనే ఆయనకు మళ్ళీ అవకాశం దక్కిందని ఇది కార్యకర్తల విజయమని రంబాల అన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వక్ఫ్ చట్ట సవరణ పార్లమెంట్లో ప్రవేశపెట్టిందని కేవలం ఆర్థికంగా వెనకబడిన ముస్లిం సోదరులకు అండగా నిలిచేందుకు వారిని ఆర్థిక పరంగా అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారని ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలను ముస్లిం సోదరులకు అలాగే కార్యకర్తలకు వివరించాలని కాకినాడలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన హాజరయ్యారని రంబాల అన్నారు. ఆ సందర్భంలో కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికిన వారిలో మాజీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి వెంకట రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెండెం సత్యనారాయణ, కాకినాడ అసెంబ్లీ కన్వీనర్ గట్టి సత్యనారాయణ, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాదా మూర్తి, మండల అధ్యక్షులు నందూరి సత్తిబాబు, ఎర్రమనేడి పద్మావతి, బల్ల సుధాకర్, పైలబోసు, ఉమ్మడి వెంకట్రావు, దాట్ల సాహితీవర్మ, కొండేటి గంగాధర్, పెంకె అరుణ్ ప్రకాష్, ఊట వీరబాబు, కండెల్లి వెంకట్, పాలిక శివ, అజయ్, సేతు మాధవరావు, సతీష్, తోరాటి వెంకన్నదొర, కానాసుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తయారీ యూనిట్లపై అంతర్రాష్ట్ర సమన్వయంతో పెద్ద ఎత్తున దాడి






● ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు.

**కురుపాం / పార్వతీపురం, మే 1 :** జిల్లాలో అక్రమ మద్య తయారీ యూనిట్లపై అంతర్రాష్ట్ర సమన్వయంతో పెద్ద ఎత్తున దాడి నిర్వహించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.శ్రీనాథుడు తెలిపారు. అక్రమ మద్యం తయారీకి వ్యతిరేకంగా నిరంతరం చర్యలు తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ, ఒడిశా ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం బందుగాం బ్లాక్ లోని అత్తిగుడ,చైన బంకిడి, ఎగువబద్ద గ్రామాల్లో ఏకకాలంలో పెద్ద ఎత్తున దాడి చేసినట్లు చెప్పారు. ఈ దాడిలో 10,800 లీ. ఎఫ్.జే వాష్, 40 లీటర్ల ఐ.డి.లిక్కర్, 200 కిలోల బ్లాక్ జాగరి, 40 కిలోల అమ్మోనియాను పట్టుకొని ధ్వంసం చేశామని తెలిపారు. అక్రమ మద్య%శీ% తయారీకి సంబంధించిన క్రాస్-బోర్డర్ కార్యకలాపాల గురించి ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ రైడ్ నిర్వహించామని,ఈ పదార్థాల నుండి ప్రమాదకరమైన నకిలీ మద్యం తయారు చేయబడి, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. అక్రమ మద్య%శీ% వ్యవస్థపై సజాతీయ చర్యలు తీసుకోవడానికి ఈ అంతర్రాష్ట్ర ఆపరేషన్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం ఇలాంటి కఠినమైన చర్యలను కొనసాగిస్తామన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మరింత విజిలెన్స్ పెంచి, అక్రమ మద్యం తయారీని పూర్తిగా నిర్మూలించడానికి ఇలాంటి సంయుక్త ఆపరేషన్లు కొనసాగిస్తామని చెప్పారు.

ఈ సమన్వయ ఆపరేషన్ లో పార్వతీపురం, సీతానగరం, బొబ్బిలి, సాలూరు ఎస్.హెచ్.ఓ బృందాలు, బి.ఎం.పి.పి సాలూరు, ఇ.ఎస్.టి.ఎఫ్ విజయనగరం, ఒడిశా ఎక్సైజ్ అధికారులు వెరసి మొత్తం 27 మంది పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ఉద్యమాలకు సిద్ధం కావాలి

● సిఐటియు జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు రాంబాబు. పిలుపు





**వంగర పెన్ పవర్ మే 1 :** వంగరలో ఘనంగా మేడే వేడుకలు గురువారం నిర్వహించారు. మేడే స్ఫూర్తితో కార్మికులంతా తమ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు దర్రు రాంబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పేర్ యూనియన్ నాయకులు సిహెచ్ రూపవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు పూర్వ నాయకులు, జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మజ్జి గణపతి పాల్గొని కార్మికుల ఉద్దేశించి ప్రసంగించారు. మేడే వర్ధిల్లాలి , కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి కార్మిక సంఘాల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎ ల సంఘ నాయకులు దళిత బహుజన సంఘాల జేఏసీ నాయకులు మజ్జిగ గణపతి రావు, గంగులు, యజ్జల అప్పలస్వామి, పి.భారతి, జి.కుమారి, మీనాకుమారి, మరియమ్మ సత్యవతి, అంగన్వాడిలు, ఆటో కార్మికులు, ఆశ కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా (స్పోవ్జ్ )కొత్త ఫెంక్షన్ పంపిణి



**చోడవరం పెన్ పవర్ మే 01:** చోడవరం మండలం శేమునాపల్లి గ్రామం లొ ఎన్టీఆర్ భోరసా ఫెంక్షన్ కార్యక్రమం లొ కొత్త ఫెంక్షన్ పెంటకోట పైడితల్లి మరణించటం తో అయన వైఫ్ కీ ఈ నెల మొదటి ఫెంక్షన్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రేసిడెంట్ కే. బోగేష్ ఎక్స్ సర్పంచ్ దాడి. జయప్రకాష్, టీడీపీ గ్రామ టీడీపీ అధ్యక్షులు దాడి. వెంకట అప్పారావు దాడి. రమేష్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శివదీప్, సర్వేర్ తరుణ్ పాల్గున్నారు.

# ప్రధానమంత్రి మోడీ సభను జయప్రదం చేయండి

● జన సైనికులు అందరికీ పిలుపు



**పాడేరు,పెన్ పవర్ మే 01.** అల్లూరి జిల్లా పాడేరు అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు మే 02 బుధవారం అమరావతికి విచ్చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేసేందుకు జనసైనికులు అంతా భారీ సంఖ్యలో తరలి వెళ్దాం... మోడీ సభకు తరలి వెళ్లేందుకు సిద్ధం కావాలి అనీ పిలుపునిచ్చారు పాడేరు నియోజకవర్గానికి 12 బస్సులు కేటాయించారు ప్రతి మండలం నుంచి రెండు బస్సులు కేటాయించడం జరిగింది ఈ బస్సుల బాధ్యతలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులకు అప్పగించడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులతో సమన్వయం చేసుకొని మోడీ సభకు భారీ ఎత్తున కూటమి నాయకులు,ప్రజలు తరలి వెళ్లేలా చూడాలని కోరుతున్నారు

పాడేరు అసెంబ్లీ,అరకు పార్లమెంట్ నియోజకవర్గం

ప్రజలు భారీగా రావాలని పిలుపునిచ్చారు.

# కపిలేశ్వరఆలయ 33వ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు





**వంగర పెన్ పవర్ మే 1:** మద్దువలస గ్రామములో వెలిసి ఉన్న శ్రీ కపిలేశ్వర ఆలయం 33వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జాడ శశిభూసనరావు.ఆధ్వర్యంలో కపిలేశ్వరునికి టెంకాయ పాలభిషేకాలు బిల్వపత్ర విభూది పంచామృతాలతో భక్తులతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి భక్తులుపసుపు కుంకుమలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని భక్తులు నిర్వహించారు. పార్వతి పరమేశ్వరుల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని చేస్తూ కళ్యాణాన్ని భక్తులుతిలకించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# అనంతగిరి మండలంలో కార్మికుల దినోత్సవ ఉత్సవాల ఘనంగా.



**అనంతగిరి పెన్ పవర్ మే 1.** మేడే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్స్ రద్దు కై పోరాటం చేయాలని కార్మికులకు అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు పిలుపునిచ్చారు. గురువారం అనంతగిరి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మందుగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అంగన్వాడీ యూనియన్ నాయకులు సి.హెచ్ కళావతి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సభలో జెడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం చెయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు మేలు చెయ్యడం కోసం కార్మికులకు అన్యాయం చేస్తుందని, ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పి. మంజుల సాగర సుమిత్ర, కన్యాకుమారి, చిలకమ్మ, భవన నిర్మాణ కార్మికులు కిల్లో దొన్ను, శిరగం నాగరాజు నాయుడు, పాంగి మద్దు, గిరిజన సంఘం నాయకులు సోమెల నాగులు యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు, యూటిఎఫ్ మండల కార్యదర్శి నరాజి మలేశ్వరరావు, అంబులెన్స్ డ్రైవర్ యూనియన్ నాయకులు పాంగి శ్రీరాం, పాంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**ఆలమూరు, పెన్ పవర్,మే01:** మేడే పురస్కరించుకుని మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో గురువారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు జరిగాయి. అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ జెండాను మండల కార్యదర్శి జె.ఏసురాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులకోసం నిరంతరం పోరాడేది పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, నేడు మనం అనుభవించే హక్కుల పోరాటాల ద్వారా సాధించినవే అని, అలాంటి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు వి.శ్యామ్ మాట్లాడుతూ కార్మిక హక్కులు కలరాస్తూ కేంద్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని, పోరాడి సాధించుకున్న హక్కులు తుంగలోతొక్కి నిర్వీర్యం చేస్తున్నారని, పోరాటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. కొత్తపేట నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల జీతాలు సకాలంలో




విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ఏఐటియూసి నాయకులు,పంచాయితీ వర్కర్స్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రవి, రాము,వరలక్ష్మి, పద్మ, సహవాసరావ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ మందు పిచికారీ(ఐఆర్ఎస్) పర్యవేక్షించిన డాక్టర్ జగన్మోహన్ ..



**కురుపాం / పార్వతీపురం పెన్ పవర్,,మే1:** దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. గురువారం ప్రారంభమైన ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏఎంఓ డి.సూర్యనారాయణ తో కలిసి అదారు పంచాయతీలో గల గేదెగుమ్మివలస లో వైద్య సిబ్బంది నిర్వహించిన స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును దగ్గరుండి గమనించారు. ఇళ్లల్లో గల అన్ని గదుల్లోనూ పిచికారీ జరగాలని,అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పిచికారీ పూర్తి అయిన ఇళ్లకు మార్కింగ్ తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించారు. స్ప్రేయింగ్ చేపడుతున్న సిబ్బంది ఐఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేస్తున్నదీ దగ్గరుండి పరిశీలించారు.ఏసిఎం5% పొడిని ఐఆర్ఎస్ ద్రావణానికి వినియోగించడం జరిగింది.స్ప్రే చేస్తున్న సిబ్బంది రక్షణ కవచాలైన మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు.కార్యక్రమ అనంతరం స్ప్రే పరికరాలను జనావాసాలకు దూరంగా శుభ్రపరచాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కె.కౌశిక్, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ,ఎంటిఎస్ రామకృష్ణ,సూపర్వైజర్ కృష్ణంరాజు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# జాతీయ లోక్ అదాలత్ వాయిదా...



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 1:** ఈ నెల 10వ తేదిన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ వాయిదా పడిందని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సాధికారత కమిటి అధ్యక్షులు ఎస్. దామోదరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు వాయిదా వేశామన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జులై 5వ తేదీన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడానికి లోక్ అదాలత్ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను పరిష్కరించుకోవడమే మిన్న అని, రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. లోక్ అదాలత్ లో బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కక్షిదారుడు వినియోగించుకుని లబ్ధి పొందాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

